ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది 24-07-2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్‌తో చర్చలు జరుపుతారు.

2. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు న్యూఢిల్లీ లో 2025 జాతీయ సహకార విధానాన్ని ప్రకటిస్తారు.

3. గగన్‌యాన్‌లో భాగంగా రూపొందించిన మానవ పరిశీలన ప్రయోగ వాహనం (HLVM-3) అభివృద్ధి, గ్రౌండ్ టెస్టింగ్ పూర్తయిందని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు.

4. మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ లో జరుగుతున్న నాల్గవ టెస్ట్ క్రికెట్ మ్యాచ్ లో భారత్ మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 4 వికెట్ల నష్టానికి 264 పరుగులు చేసింది.

**PM - UK VISIT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో చర్చలు జరుపు తారు. బ్రిటిష్ ప్రధానమంత్రి అధికారిక నివాసం చెకర్స్ లో ఈ చర్చలు జరుగుతాయి. ఈ సందర్భంగా రెండు దేశాల మధ్య వ్యూహాత్మక సంబంధాలలో కొత్త ఉత్సాహాన్ని నింపేందుకు ఇరువురు నేతలు విస్తృత చర్చలు జరుపుతారని భావిస్తున్నారు. రక్షణ , వాణిజ్యం, సాంకేతిక రంగాలలో

ద్వైపాక్షిక సంబంధాలను మరింత విస్తరించేందుకు రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధానమంత్రి నిన్న రాత్రి బ్రిటన్ చేరుకున్నారు.

**బైట్ ... రాజేష్ బాలీ**

భారత్-యుకె స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అధికారికీకరణ ప్రధానమంత్రి పర్యటనలో ప్రధానమైనది. కాగా, భారత వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ , బ్రిటన్ వాణిజ్య మంత్రి జోనాథన్ రేనాల్డ్స్ ఈరోజు ఇద్దరు ప్రధానుల సమక్షంలో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేస్తారు.

NSD

**SHAH -NATIONAL COOPERATIVE POLICY 2025**

కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఈరోజు న్యూఢిల్లీలో అటల్ అక్షయ్ ఉర్జా భవన్‌లో 2025జాతీయ సహకార విధానా న్ని ప్రకటిస్తారు. ఈ విధానం , 2025 నుంచి 2045 వరకు రాబోయే రెండు దశాబ్దాల పాటు దేశ సహకార ఉద్యమానికి మార్గనిర్దేశం చేస్తుందని భావిస్తున్నారు. సహకార రంగాన్ని ఆధునీకరించడం "సహకార్ సే సమృద్ధి" అనే దార్శనికతకు అనుగుణంగా మార్చడం అనే లక్ష్యంతో కొత్త విధానాన్ని రూపొందించినట్లు సహకార మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది అట్టడుగు స్థాయి అభివృద్ధిని పెంచడానికి "వికసిత్ భారత్ 2047" లక్ష్యాన్ని సాధించడంలో సహకార సంస్థల పాత్రను పెంచడానికి తోడ్పడుతుందని ఆ శాఖ పేర్కొంది. మాజీ కేంద్ర మంత్రి సురేష్ ప్రభు అధ్యక్షతన 48 మంది సభ్యుల కమిటీ ఈ కొత్త విధానాన్ని రూపొందించింది. ఈ విధానం సహకార పర్యావరణ వ్యవస్థలో నిర్మాణాత్మక మార్పులను తీసుకువస్తుందని, ఆవిష్కరణ, పారదర్శకత, స్థిరత్వాన్ని ప్రోత్సహిస్తుందని మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**HARDEEP - ETHANOL BLENDING**

భారత్ ఐదేళ్ల ముందుగానే పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలిపే లక్ష్యాన్ని చేరుకుందని పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి అన్నారు. 2014లో కేవలం 1.5 శాతం నుండి 2025లో 20 శాతానికి పెరిగిందని ఈ క్లీన్ ఎనర్జీ పెరుగుదల 1.36 లక్షల కోట్ల రూపాయల విదేశీ మారకాన్ని ఆదా చేసిందని మంత్రి సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. దీనివల్ల రైతులకు 1.18 లక్షల కోట్ల రూపాయలు చెల్లించామని , 698 లక్షల టన్నుల కర్బన ఉద్గారాలను తగ్గించామని హర్దీప్ సింగ్ తెలిపారు.

NSD

**PAR – ADJOURN:**

ప్రతిపక్షాలు నిరసనను కొనసాగించడంతో పార్లమెంటు ఉభయ సభల కార్యకలాపాల కు వరుసగా నిన్న మూడవ రోజు కూడా అంతరాయం కలిగింది. బీహార్‌లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ, తదితర అంశాలపై చర్చకు ప్రతిపక్షాలు డిమాండ్ చే శాయి. లోక్‌సభ, రాజ్యసభ లు నిన్న రెండు సార్లు వాయిదా పడి, చివరికి ఈరోజుకి వాయిదా పడ్డాయి. రెండవ వాయిదా తర్వాత నిన్న మధ్యాహ్నం 2 గంటలకు లోక్‌సభ సమావేశం కాగా , కాంగ్రెస్, డిఎంకె, సమాజ్‌వాదీ, తదితర ప్రతిపక్ష పార్టీల సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి తమ డిమాండ్ల కు అనుకూలంగా నినాదాలు చేశా రు. గందరగోళం కొనసాగడంతో స్పీకర్ సభను ఈరోజుకు వాయిదా వేశారు.

**NSD**

**బ్రేక్**

**LS-GAGANYAAN**

దేశంలోని మొట్టమొదటి మానవ అంతరిక్ష ప్రయాణ కార్యక్రమం గగన్‌యాన్‌లో భాగంగా రూపొందించిన మానవ పరిశీలన ప్రయోగ వాహనం (HLVM 3) అభివృద్ధి, గ్రౌండ్ టెస్టింగ్ పూర్తయిందని కేంద్ర శాస్త్ర , సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ నిన్న లోక్‌సభలో

తెలిపారు. క్రూ మాడ్యూల్ , సర్వీస్ మాడ్యూల్ కోసం ప్రొపల్షన్ సిస్టమ్‌లను అభివృద్ధి చేసి , పరీక్షించినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వం 2027లో మానవ సహిత అంతరిక్ష విమానాలను నిర్వహించడం ప్రభుత్వం లక్ష్యంగా ఉందని , 2035 నాటికి భారతీయ అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయడం , 2040 నాటికి మొదటి భారతీయుడిని చంద్రునిపైకి పంపడం వంటి అంతరిక్షంలో దీర్ఘకాలిక ఆశయాలను నిర్దేశించుకున్నట్లు డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.

NSD

**WORLD FOOD INDIA-PASWAN**

ఆహార శుద్ధి పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఈ యేడాది సెప్టెంబర్ 25 నుండి న్యూఢిల్లీలోని భారత మండపంలో వరల్డ్ ఫుడ్ ఇండియా 2025 4వ ఎడిషన్‌ను నిర్వహించనుంది. నాలుగు రోజుల ఈ కార్యక్రమం "సమృద్ధికై శుద్ధి ' అనే ఇతివృత్తంతో కొనసాగుతుంది. న్యూఢిల్లీలో జరిగిన ప్రారంభ కార్యక్రమంలో కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్ మాట్లాడుతూ.... ఆహార శుద్ధి రంగం అభివృద్ధికి కొత్త ఆలోచనలు , ఆవిష్కరణలు, ఉత్తమ పద్ధతులను పంచుకోవడానికి ఈ కార్యక్రమం భాగస్వాములందరినీ ఒక్కచోట చేర్చుతుందని అన్నారు.

NSD

**REV. SHILONG-NATIONAL BROADCASTING DAY**

ఆకాశవాణి షిల్లాంగ్‌లోని యు సోసో థామ్ ఆడిటోరియంలో నిన్న జాతీయ ప్రసార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకాశవాణి డైరెక్టర్ జనరల్ డాక్టర్ ప్రజ్ఞా పాలివాల్ గౌర్ మాట్లాడుతూ.... డిజిటల్ యుగంలో విశ్వసనీయ స్వరంగా ఆకాశవాణి 90 సంవత్సరాల వారసత్వాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. News on air యాప్, ఓటీటీ సేవలో వేవ్స్ వంటి కొత్త వేదికలను స్వాగతించాలని ఆమె ప్రేక్షకులను కోరారు. భారతీయ ప్రజా ప్రసారంలో విశ్వాసం, సంప్రదాయం, ఆవిష్కరణలకు దారితీసే ఆకాశవాణి లక్ష్యాన్ని డాక్టర్ గౌర్ పునరుద్ఘాటించారు.

Byte ప్రజ్ఞా పాలివాల్

NSD

**LS - MODERNISATION**

దేశంలోని అన్ని రాష్ట్రాలలో ఆకాశవాణి , దూరదర్శన్ కేంద్రాల ఆధునీకరణకు , విస్తరణకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని కేంద్ర సమాచార , ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ తెలిపారు. లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానమిస్తూ ఆయన.... కేంద్ర ప్రభుత్వ పథకం - ప్రసార మౌలిక సదుపాయాలు నెట్‌వర్క్ అభివృద్ధి ( BIND) కింద ఈ కేంద్రాలను నవీకరిస్తున్నట్లు పేర్కొన్నారు.

NSD

**IMD-WEATHER**

ఈరోజు కర్ణాటక తీర ప్రాంతం, కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్రలో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే రెండు, మూడు రోజుల్లో ఢిల్లీ, చండీగఢ్, హర్యానా, జమ్మూ-కాశ్మీర్, బీహార్, గుజరాత్, ఈశాన్య రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఆ శాఖ పేర్కొంది. అండమాన్-నికోబార్ దీవులు , ఝార్ఖండ్, జమ్మూ-కాశ్మీర్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్ , సిక్కింలలో ఈరోజు ఈదురుగాలులు , ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

NSD

**TELANGANA - RAIN**

తెలంగాణలోని అనేక జిల్లాల్లో గడిచిన 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవడంతో వాగులు, సరస్సులు, రోడ్లు నిండిపోయాయి. దీంతో అధికారులు కొన్ని చోట్ల ట్రాఫిక్ మళ్లింపులు, అత్యవసర చర్యలు తీసుకున్నారు.

NSD

**CRICKET-IND-ENG TEST**

ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ క్రికెట్ సిరీస్‌లో భాగంగా మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ లో జరుగుతున్న నాల్గవ టెస్ట్ మ్యాచ్ లో రెండవ రోజు భారత్ తన తొలి ఇన్నింగ్స్ ను ఈరోజు తిరిగి ప్రారంభిస్తుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. అంతకుముందు, మొదటి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 83 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 264 పరుగులు చేసింది.

NSD

**SHUKLA MP-II 24.07.2025**

**PM - UK VISIT**

Prime Minister Narendra Modi will hold talks with his British counterpart Keir Starmer today. The talks will be held at Chequers, the official country residence of British Prime Minister, which is located 50 km northwest of London. The wide-ranging talks are expected to focus on imparting a new momentum in the strategic ties between the two countries. Prime Minister Modi arrived in UK last night on a two-day visit to expand the bilateral ties in areas of defence, trade and technology. Formalisation of the landmark India-UK Free Trade Agreement (FTA) is set to be a major outcome of Mr Modi’s visit. Commerce Minister Piyush Goyal and his British counterpart Jonathan Reynolds will sign the FTA in the presence of the two prime ministers today. The trade deal, firmed up after three years of negotiations, is expected to ensure comprehensive market access for Indian goods across all sectors and India will gain from tariff elimination on about 99 percent of product categories covering almost 100 percent of the trade values. More from our correspondent:

**V/C- RAJESH**

*When* ***Mr Modi reached at the place of his stay, he was welcomed with much enthusiasm by the Indian diaspora waiting to see him. The Prime Minister shook hands with many as the crowd cheered him as the cultural troops played music of different states of India. Some of the persons including women got emotional as well seeing Mr Modi face to face.***

**BYTES OF SURROUND SOUND DHOL ETC WITH CHEERING**

***He also met the winners of 'Know India Program'. People from all age groups were excited to see him.***

**(S/B - THREE VIDEO)**

***After having an interaction with Mr Starmer on wide-ranging issues to further enhance the economic partnership, aimed at fostering prosperity, growth and jobs creation in both countries. Signing of the FTA will further strengthen the historical relations between both the countries. Later in the evening, Mr. Modi will call upon King Charles III as well. Rajesh Bali, Akashvani News, London.***

From London, Mr Modi will travel to the Maldives tomorrow at the invitation of President Mohamed Muizzu in the second leg of his two-nation visit. Prime Minister Modi will be the 'Guest of Honour' at the celebrations of the 60th anniversary of the Independence of Maldives on Saturday. Mr Modi will hold talks with President Muizzu and inaugurate infrastructure projects. Maldives is a very important partner in India's Neighbourhood First policy and Vision MAHASAGAR.

**AMIT SHAH - COOPERATIVE POLICY**

Union Home and Cooperation Minister Amit Shah will announce the National Cooperative Policy 2025 at Atal Akshay Urja Bhawan in New Delhi today. The policy, seen as a major reform initiative, is expected to guide India's cooperative movement for the next two decades, from 2025 to 2045. According to the Ministry of Cooperation, the new policy has been formulated with the aim of modernizing the sector and aligning it with the vision of "Prosperity through Cooperation (Sahkar se Samriddhi)." It will serve as a roadmap to boost grassroots-level development and enhance the role of cooperatives in achieving the goal of "Viksit Bharat 2047." India's first National Cooperative Policy was introduced in 2002, providing a basic framework for managing the economic activities of cooperative institutions. The new policy aims to make cooperative institutions more inclusive, professionally managed, and future-ready. A 48-member committee, chaired by former Union Minister Suresh Prabhu, has prepared the new Policy. The policy is expected to bring structural changes to the cooperative ecosystem, promoting innovation, transparency, and sustainability.

**LS-GAGANYAAN**

Development and ground testing of the Human Rated Launch Vehicle of country's first human spaceflight programme Gaganyaan has completed.

This was stated by Science and Technology Minister Dr. Jitendra Singh in a written reply in the Lok Sabha today. The Minister said, propulsion systems for the crew module and service module have been developed and tested. The government has set a target of crewed spaceflight in 2027 and laid out long-term ambitions in space, including setting up the Bharatiya Antariksha Station by 2035 and sending the first Indian to the Moon by 2040.

**WORLD FOOD INDIA-PASWAN**

Ministry of Food Processing Industries will organise the 4th edition of World Food India 2025 at Bharat Mandapam in New Delhi from 25th of September this year. The theme of the four day event is Processing for Prosperity. Speaking at the Curtain Raiser event in New Delhi, Union Minister of Food Processing Industries Chirag Paswan said the event will bring together the Stakeholders to share new ideas, innovation and best practices for the growth of food processing sector. He said, this sector has a potential to enhance the income of farmers, creating job opportunities and generating revenue. He emphasized for harnessing the the potential of this sector which is now untapped. Mr Paswan said that the aim of the government to make India a food processing hub.

**Byte - Chirag Paswan**

**<><>ANAND/ DIPENDRA 2105 HRS**

**HARDEEP - ETHANOL BLENDING**

Petroleum and Natural Gas Minister Hardeep Singh Puri has said that India has hit 20 percent ethanol blending in petrol five years ahead of target. In a social media post, Mr Puri said this clean energy leap from just 1.5 percent in 2014 to 20 percent in 2025 has saved 1.36 lakh crore rupees in forex. He said this has paid 1.18 lakh crore rupees to farmers and cut 698 lakh tonnes of carbon dioxide emissions.

**CB/Suparna/0512**

**REV. SHILONG-NATIONAL BROADCASTING DAY**

Akashvani Shillong celebrated National Broadcasting Day today with a

grand cultural event at the U Soso Tham Auditorium. Speaking on the occasion, Director General of Akashvani, Dr. Pragya Paliwal Gaur highlighted Akashvani's 90-year legacy, emphasizing its role as a trusted voice in the digital era. She encouraged audiences to embrace new platforms like the NewsOnAIR app and OTT service 'Waves'. Dr. Gaur lauded the performers and reaffirmed Akashvani's mission to remain a beacon of trust, tradition, and innovation in Indian public broadcasting.

**S/B - DR. PRAGYA PALIWAL GAUR, DG AKASHVANI**

**TELANGANA - RAIN**

In Telangana, several districts received heavy to extremely heavy rainfall during the past 24 hours, flooding streams, lakes, and roads. Traffic diversions and emergency measures have been prompted at some places. Mulugu and Komaram Bheem Asifabad districts bore the brunt, with officials placing the District Disaster Response Force (DDRF) on alert. Bejjur in Asifabad district recorded the highest 236.5 mm rainfall during the 24 hours rainfall till 3AM while Venkatapurma in Mulugu district recorded 218.3mm rainfall during the same time. Very heavy rainfall has also been recorded in several other locations in districts like Bhadradri Kothagudem and Karimnagar.

**MS LAKSHMI/HYDERABAD/MAIL/0615**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall at isolated places over Coastal Karnataka, Konkan, Goa and Madhya Maharashtra tomorrow. Parts of Delhi, Chandigarh, Haryana, Jammu and Kashmir, Bihar, Gujarat and north-eastern states are also likely to receive heavy rainfall during the next 2-3 days. IMD further predicted thunderstorms accompanied with lightning and gusty winds at isolated places over Andaman and Nicobar Islands, Jharkhand, Jammu and Kashmir, Uttarakhand, West Bengal and Sikkim tomorrow.

**<><><>PRIYA/2045 HRS**

**CRICKET**

In Cricket, India will resume their first innings against hosts England

on Day two of the fourth test of the Anderson-Tendulkar Trophy series at Old Trafford in Manchester today. The match will begin at 3:30 PM Indian Standard Time. Earlier, Bad light brought early stumps on Day One with India reaching 264 for 4 in 83 overs. Earlier, England won the toss and opted to bowl. Currently, visitors are trailing 1-2 in the five match series.